GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 240 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 26-02-2025 | పేజీలు : 3




# దేశంలోనే మొదటి లైఫ్ సైన్సెస్ పాలసీ

- తెలంగాణలో తిసుకు రానున్నం
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**టి మీడియా, ఫిబ్రవరి 25,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో దేశంలోనే మొట్టమొదటి "లైఫ్ సైన్సెస్ పాలసీ"ని తీసుకురానున్నట్టు ముఖ్యమంత్రిఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలో దేశ విదేశాల పెట్టుబడులకు సులభతరమైన పారిశ్రామిక విధానం, అవసరమైన మౌలిక సదుపాయలు కల్పన, అందుకు అనుగుణమైన పాలసీ, తగిన సహకారాన్ని అందించడంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతుందని చెప్పారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ప్రతిష్టాత్మకమైన 'బయో ఆసియా –2025' రెండు రోజుల సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మకమైన సదస్సుకు ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, దేశీయ సంస్థలతో పాటు ఆ రంగంలో నిపుణులు, నిష్ణాతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "బయో ఆసియా సదస్సు హైదరాబాద్ ను ప్రపంచ లైఫ్‌సైన్సెస్ రాజధానిగా మార్చింది. ఫార్మా, ఐటీ, డిజిటల్ హెల్త్ రంగాల్లో గడిచిన 25 ఏళ్లగా హైదరాబాద్ ను ఒక పవర్ హౌజ్‌గా నిలబెట్టింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. బయో సైన్సెస్‌లో పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న




దార్శకనితతో ప్రభుత్వం ముందునుంచి పనిచేస్తోంది. జినోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నాం. హెల్త్‌కేర్ రంగం భవిష్యత్తును నిర్ధేశించడంతో పాటు ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా బయో ఆసియా దేశవిదేశాలను ఆకర్షిస్తోంది. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాం. నిన్ననే ఆమ్‌జెన్ కంపెనీ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించింది. ప్రభుత్వ సహకారానికి ఇది నిదర్శనం. జర్మనీ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదికపై మరో 4 బహుళజాతి కంపెనీలను తెలంగాణ పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. గతేడాది హెల్త్‌కేర్ సదస్సును కూడా విజయవంతంగా నిర్వహించాం. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో భారతదేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో తెలంగాణ రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. అలాగే, గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలో రూ. 40,000 కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150 పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతంలో మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా, ఫార్మా క్లస్టర్స్ అభివృద్ధి చేస్తున్నాం. తద్వారా 5 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. వచ్చే పదేళ్లలో తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే కాకుండా చైనా ప్లస్ వన్ ఆలోచనలకు సరైన ప్రత్యామ్నాయ కేంద్రంగా తెలంగాణను అభివృద్ధి చేస్తున్నాం. నెట్ జీరో సిటీ కింద అనేక లక్ష్యాలను నిర్దేశించాం. దేశ విదేశాల నుంచి బయో ఆసియా సదస్సుకు హాజరైన ప్రతినిధులందరికీ అభినందనలు. మీరంతా పెట్టుబడులకు తెలంగాణ అనువైన వేదికగా అవకాశాలను ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాం". అని ముఖ్యమంత్రి గారు సదస్సును ఉద్దేశించి వివరించారు. ఈ వేదికగా జినోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్ 2025 ను ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రిసిషన్ హెల్త్ రీసెర్చ్ (ప్రిసైస్) సింగపూర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ. పాట్రిక్ టాన్‌కు బహూకరించారు. ప్రారంభ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు గారు, క్వీన్స్ లాండ్ గవర్నర్ డాక్టర్ జెన్నెట్ యంగ్ గారితో పాటు ఇతర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

# రాష్ట్రంలో ప్రతిపక్షం అనేది లేదు


- ప్రజలు ఆ అవకాశం ఇవ్వలేదు
- ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**టీ మీడియా, ఫిబ్రవరి 25,అమరావతి :**

శాసనసభ్యులు పౌరులకు ఆదర్శంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గవర్నర్ ప్రసంగిస్తుంటే వైఎస్సార్సీపీ నేతలు అలా ప్రవర్తించవచ్చా? అని ప్రశ్నించారు. ఆ పార్టీ నాయకులు గొడవ, బూతులకు పర్యాయపదాలుగా మారారని విమర్శించారు. చట్టాలు చేయాల్సిన వాళ్లే నియమాలు ఉల్లంఘిస్తే ఎలా అని నిలదీశారు. అసెంబ్లీలో వైఎస్సార్సీపీ విధ్వంసం చూస్తే వివేకా హత్యే గుర్తొచ్చిందని వ్యాఖ్యానించారు. వైఎస్సార్సీపీని ఐదేళ్లు తట్టుకొని నిలబడిన చంద్రబాబుకు హ్యాట్సాఫ్ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆ పార్టీ నేతలు అసెంబ్లీలోనే ఇలా ప్రవర్తిస్తే బయట ఇంకెలా ప్రవర్తిస్తారోనని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం మినిమం గవర్నమెంట్ మ్యాక్సిమం గవర్నెన్స్ అని తెలిపారు. గవర్నర్ సందేశాన్ని వైఎస్సార్సీపీ నాయకులు బాయ్‌కాట్ చేయడం దురదృష్టకర మన్నారు. వారు ఇబ్బంది పెడుతున్నా గవర్నర్ విజయవంతంగా ప్రసంగం పూర్తిచేశారని అందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఎన్డీయే సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరి స్తున్నారు. వైఎస్సార్సీపీ నేతలతీరు పట్ల గవర్నర్‌కు మేం క్షమాపణలు చెబుతున్నాం. మా తప్పు లేకున్నా గవర్నర్‌కు క్షమాపణలు తెలియజేస్తున్నాం. గత ప్రభుత్వం రాజధాని పట్ల 3 ముక్కలాట ఆడింది. వైఎస్సార్సీపీ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయి. ఒకేరోజు 13,326 గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించాం. అప్పటి సర్కార్ ఐదేళ్లలో కేవలం 1800 కిలోమీటర్ల సీసీ రోడ్లు వేసింది. మా ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే 4000ల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు వేశాం. మా హయాంలో 22,000లకు పైగా గోకులాలు నిర్మించాం. గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేసింది.– పవన్ కల్యాణ్, ఉప ముఖ్యమంత్రిగత ప్రభుత్వంలో అటవీశాఖ మంత్రి 77 ఎకరాల అటవీభూమి ఆక్రమించారు. రాష్ట్రంలో ఎర్రచందనం కొట్టి తరలిస్తుంటే కర్ణాటక అటవీ అధికారులు పట్టుకొన్నారు. కర్ణాటక అధికారులు పట్టుకొన్న ఎర్రచందనం వేల వేస్తే వారికి రూ.185 కోట్లు వచ్చింది. పొలంగూడ గిరిజన గ్రామానికి రోడ్డు వేయడం వల్ల డోలి మోతలు తప్పాయి. అక్కడికి అంబులెన్స్‌లు వెళ్లి ప్రాణాలు కాపాడుతున్నాయి. సీఎం కృషి వల్లే విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించుకున్నాం. గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్లాట్లు వేసేందుకు సిద్ధపడింది' అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సంకీర్ణ ప్రభుత్వం సవాళ్లతో కూడుకున్నదని పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్ని సమస్యలున్నా ప్రజల కోసం కలిసే ఉంటామని స్పష్టంచేశారు. తాము కలిసి లేకుంటే ప్రజలకు ద్రోహం చేసినట్లేనని చెప్పారు. తమను అగౌరవపరిచేలా మాట్లాడినా కలిసే ఉండనున్నట్లు తెలిపారు. 15 ఏళ్లపాటు కలిసే అధికారంలో ఉంటామని వివరించారు. ఏపీలో ప్రతిపక్షం అనేది లేదని ప్రజలు ఆ అవకాశం ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రాణం ఉన్నంతవరకు రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# మే నెలలో తల్లికి వందనం అమలు



## అసెంబ్లీ లో సీఎం చంద్రబాబు

**టీ మీడియా, ఫిబ్రవరి 25, అమరావతి :**

స్వార్థ ప్రయోజనాల కోసం తాము కలిసి పోటీ చేయలేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతో కలిసి పోటీ చేసినట్లు చెప్పారు. వైఎసార్సీపీ పాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ నిర్వీర్యమైందని ఆరోపించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ లేకుంటే ఏపీని పునర్నిర్మాణం చేయలేమని భావించామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారు. వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్?ను ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన సభ కౌరవసభని చంద్రబాబు విమర్శించారు. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశామని గుర్తుచేశారు. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయిందని చెప్పారు. శాసనసభలో నిన్న (సోమవారం) చీకటి రోజు అని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు. సోమవారం నాడు వైఎస్సార్సీపీ నేతలు కేవలం 11 నిమిషాలే అసెంబ్లీలో ఉన్నారని వివరించారు. సంప్రదాయాలు మరచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది తాము కాదని ప్రజలని చంద్రబాబు వెల్లడించారు."ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం. రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2,000లు ఆ తర్వాత రూ.4,000లు చేశాం. దివ్యాంగుల పింఛన్‌ను రూ.6,000లకు పెంచాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15,000లు ఇస్తున్నాం. పింఛన్ల రూపంలో ఏటా రూ.34,000ల కోట్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ. పేదలకు అన్నం పెడుతున్నటువంటి అన్న క్యాంటీన్లను గత సర్కార్ మూసేసింది. మా ప్రభుత్వం రాగానే 203 అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించాం.మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తాం. త్వరలో రైతు భరోసా అమలు చేయనున్నాం. రైతు భరోసా కింద కేంద్రం, రాష్ట్రం కలిసి రూ.20,000లు ఇస్తాం. మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు రూ.20,000లు అందిస్తాం. అభివృద్ధి చేస్తే ఆదాయం పెరుగుతుంది. పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తాం. వచ్చే ఏడాది 16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం' అని చంద్రబాబు తెలిపారు.నిరుద్యోగులకు నెలకు రూ.3,000ల భృతి ఇస్తాం. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ రూ.2.50 లక్షల బీమా చెల్లిస్తాం. మధ్య తరగతి బలంగా ఉంటే సమాజం బలంగా తయారవుతుంది. పోలవరాన్ని నిర్వీర్యం చేశారు. అని చంద్రబాబు పేర్కొన్నారు.




# వంద మీటర్లలో ఆగిపోయాం

## ఉత్తరాఖండ్ బృందం

**టి మీడియా, ఫిబ్రవరి 25,హైదరాబాద్ బ్యూరో :**

ఎస్ఎల్‌బీసీలో కొనసాగుతున్న రక్షణ చర్యలకు సహాయం చేసేందుకు ఉత్తరాఖండ్ బృందం తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ బృందం గతంలో ఉత్తరాఖండ్‌లో సొరంగ మార్గంలో జరిగిన ప్రమాదంలో సుమారు 42 మందిని రక్షించారు. నిన్న వెళ్లినప్పుడు చివరి 100 మీటర్ల వరకు చేరుకున్నా అక్కడి పరిస్థితిని చెపుతామంటున్నారు. సొరంగంలోకి వెళ్తున్న ఉత్తరాఖండ్ బృందంతో మా ప్రతినిధి స్వామికిరణ్ ముఖాముఖి ముచ్చటించారు. వంద మీటర్ల దూరంలో నిలిచిపోవాల్సి వచ్చిందని, ఇవాళ పూర్తి సామాగ్రితో వెళ్తున్నామని సిబ్బంది తెలిపారు. వారిని రక్షించేందుకు తమ పూర్తిస్థాయి సామర్థ్యంతో శ్రమిస్తున్నామని చెప్పారు. టెన్నెల్ బోరింగ్ మిషన్ సొరంగంలో అడ్డుగా ఉన్నందున మరింత ముందుకు వెళ్లడం కష్టంగా ఉందన్నారు. మరోసారి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. లోపల అంతా బురదగా ఉండటం వల్ల కిలోమీటర్ మేర నడవటం చాలా కష్టంగా ఉంది. ఇవాళ తాళ్లు, లైట్ల సాయంతో మరింత ముందుకు వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు ప్రకటించారు. టీబీఎం ముందుకు చేరుకుంటే లోపల చిక్కుకున్న వారి గురించి తెలిసే అవకాశం ఉందంటున్నారు.



## సర్వశక్తులు ఉపయోగిస్తాం...మంత్రుల బృందం

ప్రమాద సంఘటనలు చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొనున్నట్లు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, కోమటి రెడ్డి వెంకట రెడ్డిలు స్పష్టం చేశారు. భట్టి విక్రమార్క ఆద్వర్యంలోని మంత్రులబృందం నేడు ఎస్ఎల్?బీసీ ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయ కార్యక్రమాలను నేడు స్వయంగా అంచనా వేశారు. అనంతరం, వారు ప్రాజెక్ట్ స్థలంలోని జేపీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాలపై సమీక్షించారు.


### బురద ఉంది

ఈ సందర్భంగా ప్రమాద సంఘటన జరిగిన విధానాన్నిరాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్?తోసహా సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ, ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న వివిధ ఏజెన్సీల ప్రతినిధులు వివరించారు. ఎస్ఎల్?బీసీ సంఘటన స్థలంలో 40 నుంచి 50 మీటర్ల మేర బురద నిండుకుందని తెలిపారు. ఈ దుర్ఘటనలో 42 మంది సురక్షితంగా బయటికి రాగా, 8 మంది లోపల చిక్కుకున్నారని వివరించారు. బురద నీటిని వెలికి తీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నామని వివరించారు. ఎడమ కాలువ టన్నెల్?లో 11 కిలోమీటర్ల తర్వాత నీటితో కలిగివుందని, అయినప్పటికీ 11.5 కిలోమీటర్ల దూరం వరకు వివిధ ఏజెన్సీల రక్షణ బృందాలు వెళ్లగలిగాయని వివరించారు.



# సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసు

- మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు జీవితఖైదు



**టీ మీడియా, ఫిబ్రవరి 25,ఢిల్లీ బ్యూరో :**
దేశ రాజధాని ఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో ఢిల్లీలోని ఓ కోర్టు మంగళవారం సంచలన తీర్పును వెలువరించింది. ఆ మారణకాండ సందర్భంగా జరిగిన ఓ హత్య కేసులో ఈనెల (ఫిబ్రవరి) 12వ తేదీనే దోషిగా తేలిన కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు జీవిత ఖైదు శిక్షను విధించింది. స్పెషల్ జడ్జి కావేరీ బవేజా ఈమేరకు తీర్పు ఇచ్చారు.ఢిల్లీలో 1984 నవంబరు 1న జస్వంత్ సింగ్ అనే వ్యక్తితో పాటు, అతడి కుమారుడు తరుణ్ దీప్?సింగ్ హత్య జరిగింది. ఇందులో సజ్జన్ కుమార్ ప్రమేయం ఉందని విచారణలో తేలింది. ప్రస్తుతం ఢిల్లీలోని తిహాడ్? జైలులో ఆయన ఉన్నారు. ఈనెల 12న సజ్జన్‌ను దోషిగా నిర్ధరించిన వెంటనే తిహాడ్? జైలుకు ఢిల్లీ కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సజ్జన్ మానసిక స్థితిగతుల వివరాలతో తమకు నివేదికను సమర్పించాలని నిర్దేశించింది. ఏదైనా కేసులో దోషులకు గరిష్ఠ స్థాయి కఠిన శిక్షను విధించే ముందు, వారి మానసిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవాలని కోర్టులకు గతంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఇచ్చింది. వాటిని పాటించే క్రమంలోనే సజ్జన్ కుమార్ మానసిక ఆరోగ్యంపై తిహాడ్? జైలు నుంచి నివేదికను ఢిల్లీ కోర్టు తెప్పించుకుంది. సజ్జన్ కుమార్ వల్ల హత్యకు గురైన జస్వంత్ భార్య తరఫు న్యాయవాది కోర్టులో బలంగా వాదనలు వినిపించారు. సజ్జన్‌కు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. హత్య కేసుల్లో దోషులుగా తేలే వారికి గరిష్ఠంగా మరణశిక్ష, కనిష్ఠంగా జీవితఖైదు శిక్షను విధిస్తుంటారు.

### కేసు విచారణ సాగిందిలా

జస్వంత్, అతడి కుమారుడు తరుణ్ దీప్ సింగ్ హత్య వ్యవహారంలో తొలుత ఢిల్లీలోని పంజాబీ బాఘ్ పోలీస్? స్టేషన్‌లో కేసు నమోదైంది. తదుపరిగా దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణను చేపట్టింది. 1984 నవంబరు 1న జరిగిన ఈ హత్య కేసులో ప్రాథమిక ఆధారాలు లభించడం వల్ల ఎట్టకేలకు 2021 డిసెంబరు 16న సజ్జన్ కుమార్‌పై కోర్టులో అభియోగాలను నమోదు చేశారు. "1984 నవంబరు 1న జస్వంత్ ఇంటిపై పెద్దసంఖ్యలో అల్లరిమూకలు దాడి చేశారు. ఆ గుంపునకు సజ్జన్ కుమార్ సారథ్యం వహించారు. జస్వంత్ ఇంట్లోని వారిపై దాడి చేసేలా అల్లరి మూకలను సజ్జన్ రెచ్చగొట్టారు" అని అభియోగాల్లో ప్రస్తావించారు. ఈ ఘటనలో జస్వంత్ ఇంటిని అల్లరి మూకలు లూటీ చేసి నిప్పుపెట్టారు. ఈ విషయంలో ఇప్పటి వరకు జస్వంత్ భార్య ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా సుదీర్ఘ న్యాయపోరాటాన్ని కొనసాగించారు.

### కమిషన్ రిపోర్టులో కీలక అంశాలు

ఢిల్లీలో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లు, తదనంతర పరిణామాలపై విచారణ కోసం నానావతి కమిషన్‌ను ఏర్పాటు చేశారు. అది ఒక నివేదికను రూపొందించింది. దాని ప్రకారం, సిక్కు వ్యతిరేక అల్లర్లలో 2,733 మంది చనిపోయారు. ఈ మారణహోమం జరిగిన తర్వాత ఢిల్లీలోని ఎంతో మంది బాధితుల ఫిర్యాదు మేరకు 587 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. వీటిలో సరైన సమాచారం లేదంటూ 240 ఎఫ్ఐఆర్‌లను మూసేశారు. 250 కేసుల్లో నిందితులు నిర్దోషులుగా విడుదలయ్యారు. కేవలం 28 కేసుల్లోని 400 మంది నిందితులకు మాత్రమే శిక్షలు పడ్డాయి.సజ్జన్ కుమార్ సహా దాదాపు 50 మంది మాత్రమే హత్య కేసుల్లో దోషులుగా తేలారు. అప్పట్లో ఢిల్లీ కాంగ్రెస్ పార్టీలో ప్రభావవంతమైన నేతగా సజ్జన్ వ్యవహరించేవారు. ఢిల్లీలోని పాలం కాలనీలో 1984 నవంబరు 1, 2 తేదీల్లో జరిగిన ఐదుగురి హత్యల వ్యవహారంలో నిందితుడిగా సజ్జన్ కుమార్ ఉన్నారు. ఆ కేసులో ఢిల్లీ హైకోర్టు కూడా గతంలో ఆయనకు జీవిత ఖైదు శిక్షను విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఇప్పుడది దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉంది. ఢిల్లీ హైకోర్టులోనూ ఆయన మరో అప్పీల్ పిటిషన్ వేశారు.

# అనాలోచిత నిర్ణయాల వల్లేనీటి కష్టాలు

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు
- ట్యాంకర్ యజమానుల సమస్యలపై చర్చలు




**టీ మీడియా, ఫిబ్రవరి 25,మేడ్చల్:**
నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో తమ సమస్యలను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దృష్టికి తీసుకెళ్లిన ట్యాంకర్ల యాజమానులు,డ్రైవర్లు కొత్త ఆంక్షలతో ప్రభుత్వం వేధిస్తోందని, అందువల్లే నీటి సరఫరాను ఆపేశామని డ్రైవర్లు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. ట్యాంకర్ల యజమానులు, డ్రైవర్ల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వెంటనే అధికారులతో మాట్లాడారు. – ప్రభుత్వానికి, అధికారులకు ముందు చూపులేకపోవడం వల్లే నీటి కొరత ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి తేవడం, ట్యాంకర్లకు అదనంగా ఫీజులు కట్టాలని బెదిరించడం ఏంటని నిలదీశారు. పైగా ట్యాంకర్ల యజమానులు వేల రూపాయల డిపాజిట్లు కట్టాలని ఆంక్షలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. వేసవి పెరిగి నీటి కొరత ఏర్పడిన ఈ సమయంలో ఈ ఆంక్షలు ప్రజలకు మరిన్ని నీటి కష్టాలకు కారణం అవుతోందన్నారు. ప్రభుత్వం, అధికారులు ముందుచూపుతో వ్యవహరిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.ప్రభుత్వం నీటిని సరఫరా చేయకపోగా ప్రజలకు ప్రైవేట్ ట్యాంకర్లు అందుబాటులో లేకుండా చేయడం దారుణమని మండిపడ్డారు.ప్రభుత్వం చేయలేని పనిని ట్యాంకర్లు చేస్తుంటే అడ్డుకోవడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు.వెంటనే ట్యాంకర్లపై ఒత్తిడి మానేసి ప్రజల నీటి కష్టాలను తొలగించాలని సూచించారు.

# వ్యవసాయ బావిలో నుంచి దుర్వాసన

- గోనే సంచిలో వృద్ధురాలిమృత దేహం




**టీ మీడియా, ఫిబ్రవరి 25,జయశంకర్ భూపాలపల్లి:**
జిల్లాలో ఓ వృద్ధురాలి దారుణ హత్య సంచలనం సృష్టించింది. అత్యంత పాశవికంగా ఆమెను హతమార్చిన గుర్తు తెలియని దుండగులు.. గోనెసంచిలో కట్టి వ్యవసాయ బావిలో పడేశారు. వృద్ధురాలి మృతదేహాన్ని ఊరి చివర వ్యవసాయ బావిలో ఐదు రోజుల తర్వాత గుర్తించారు. వృద్ధురాలి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని బయటకు తీసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటన టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామ శివారులో జరిగింది. బోయినపల్లి గ్రామానికి చెందిన సూరపాక వీరమ్మ అనే మహిళను గుర్తు తెలియని దుండగులు అతి కిరాతకంగా హత్య చేశారు. ఫిబ్రవరి19వ తేదీన గర్మిళ్లపల్లి గ్రామానికి వెళ్లిన వీరమ్మ తిరిగి రాలేదు. అతర్వాత అదృశ్యం అయిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.
అయితే, ఆమె ఒంటిపై బంగారు నగలు ఉన్నాయి. ఆమె ఏమైపోయిందో తెలియక కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన చెందుతున్న క్రమంలోనే సోమవారం సాయంత్రం గర్మిళ్లపల్లె శివారులోని వ్యవసాయ బావిలో వీరమ్మ మృతదేహం లభ్యమయింది. అత్యంత దారుణంగా వీరమ్మని చంపి గోనెసంచిలో మూటకట్టి ఆ వ్యవసాయ బావిలో పడేశారు గుర్తు తెలియని దుండగులు. ఐదు రోజుల తర్వాత బావి నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి దర్యాప్తు చేపట్టారు. అయితే వృద్ధురాలి ఒంటిపై ఉన్న బంగారం కోసమే ఈ హత్య చేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రంగంలోకి దిగిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు.



## శివస్వాముల పూజలో ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 25, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో గురుస్వామి ఆహ్వానం మేరకు చింతల హనుమాన్ దేవస్థానంలో శివ స్వాములు ఇరుముడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ హెడ్ కాంగ్రెస్ హెల్త్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి. ఈ సందర్భంగా శివ స్వాములు జిల్లెల ఆదిత్య రెడ్డిని ఘనంగా సన్మానించారు.అనంతరం ఆదిత్య రెడ్డి శివ స్వాముల పూజలో పాల్గొని, ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, అక్షయ్, దేవన్న , చరణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.



## రంజాన్ మాసంలో ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి

- వినతిపత్రం అందజేసిన ఎంఐఎం

**టీ మీడియా, ఫిబ్రవరి 25, వనపర్తి బ్యూరో :**
పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేయనున్న ప్రార్థనలు కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి అఫ్రోజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు పెబ్బేరు మున్సిపాలిటీ కమిషనర్ అశోక్ రెడ్డి కి, పెబ్బేరు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరి ప్రసాద్ రెడ్డికి, ఏఈకి నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, మంచి నీటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని, మసీదు పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో తోపుడు బండ్లు,హొటళ్లు, ఇతర వ్యాపారస్తులు రాత్రి వేళలో కూడా నిర్వహించేందుకు ప్రత్యేక అనుమతి ఇవ్వాలని పోలీస్ శాఖ వారు నమాజ్ వేళలో ముస్లిం సోదరులకు టు విల్లర్ పై వెళ్తున్నపుడు వారి బైక్ లను ఆపకుండా వారికి నమాజ్ కొరకు ఇబ్బందులు కాకుండా చూడాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల ఉపాధ్యక్షుడు జాకీర్,ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజ్, జనరల్ సెక్రెటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్,హాజీ, తదితరులు పాల్గొన్నారు.

## షటిల్ కోర్ట్ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలి

**టీ మీడియా ,ఫిబ్రవరి 25, ఆత్మకూరు :**



మక్తల్ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ద్వారా ఆత్మకూరులో సెటిల్ కోర్ట్ ఇండోర్ స్టేడియం ఏర్పాటు కొరకై తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆత్మకూరు మండలంలో సెటిల్ క్రీడాకారులు చాలామంది ఉన్నారని, క్రీడాకారులకు ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా, వెంకట నరసింహారావు, తులసిరాజ్ మనీ వర్ధన్ రెడ్డి సాయి రాఘవేంద్ర కోరారు.



## ప్రజా సంక్షేమ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, ఫిబ్రవరి 25,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని ఆధునిక రంగంలో అగ్రగామిగా నిలుపెందుకు మన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చాలా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాల నుండి పెట్టుబడులని ఆకర్శించి హైదరాబాద్ మహా నగరాన్ని టెక్నాలజీ హబ్ గా మార్చడమే మన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ,ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు లక్ష్యం అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందాన్నారు. ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు,సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు

**టీ మీడియా, ఫిబ్రవరి 25,మేడ్చల్:**




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# వలసవాదులతో పార్టీని నడిపితే మనుగడ ఉండదు

- చిన్నారెడ్డిని విమర్శిస్తే పదవులు రావు




**టీ మీడియా, ఫిబ్రవరి 25, వనపర్తి బ్యూరో :**
రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పై వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మెగా రెడ్డి వర్గం అనుచరులు చిన్నారెడ్డి పై చేసిన విమర్శలపై వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్,రాజేశ్వర్ రెడ్డి, కోట్ల రవి , బి కృష్ణ, చీర్ల జనార్ధన్ , భాస్కరరావు, శేఖర్, శాంతన్న, లీలావతి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న రోజు పీసీసీ రేవంత్ రెడ్డి , ఏఐసీసీ ఏ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించిన ఎక్కువ మొత్తంలో కార్యక్రమాలను నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చామని అన్నారు. .ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వెళ్లేవారు చిన్నారెడ్డి గురించి విమర్శించే స్థాయి కాదని హెచ్చరించారు.వనపర్తిలో కొందరు నాయకులు ఎవరి మెప్పు కోసం విమర్శిస్తున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వలస వెళ్లేవారు మీరా చిన్నారెడ్డిని విమర్శించేది. ఆయన పుట్టుకతో కాంగ్రెస్ వాది అలాంటి వ్యక్తి గురించి తప్పుగా మాట్లాడితే ఎవరు సహించమని హెచ్చరించారు. రేవల్లిలో క్రషర్ లో ప్రభుత్వం భూమిలో ఉన్న రాయిని వాడుకుంటూ లాభాలు గడిస్తున్నారని ఇప్పుడు అలాంటి పనులు సులభంగా ఉండటానికి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి ,వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, వనపర్తి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ బి .కృష్ణ , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్ , సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు , వనపర్తి మండల అధ్యక్షుడు నారాయణ, మహిళా నాయకురాలు జయమ్మ, చిట్టెమ్మ, లీలావతి,సీనియర్ నాయకులు చీర్ల జనార్ధన్, బాబా, జిల్లెల ప్రవీణ్ రెడ్డి,ఆవుల చంద్రశేఖర్ , నాగార్జున, ఎంపీటీసీ రాములు, చిన్నారెడ్డి, వెంకట్రావు గౌడ్ , రాజశేఖర్ రెడ్డి, ఎంపిటిసి శేఖర్,మార్చ నాగరాజు, గట్టు దయాకర్, నాగన్న గౌడ్ ,నాయుడు, బుచ్చిరెడ్డి, గట్టు రమేష్, ధర్మారెడ్డి ,అబ్దుల్లా, లక్ష్మణ్ ,విజయ్, , ఇర్ఫాన్ , వెంకటేష్, కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.



## ఐదు వందల పడకల ఆసుపత్రి మహర్దశ

- అంగీకరించిన ఆరోగ్యశాఖ మంత్రి

**టీ మీడియా, ఫిబ్రవరి 25, వనపర్తి బ్యూరో :**
ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి , వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి . మార్చ్ 2వ తేదీన ముఖ్యమంత్రి తో కలిసి ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ దామోదర రాజనర్సింహ . పెబ్బేరు పట్టణంలో 30 పడకల ఆసుపత్రికి సైతం శంకుస్థాపన చేయనున్న మంత్రులు.కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .ళఈ సందర్భంగా వారు నియోజకవర్గంలో 1000 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు భూమి పూజలు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.




## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఆదిత్యరెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 25, వనపర్తి బ్యూరో :**
పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాతపల్లి ప్రీమియర్ లీగ్ – 6 కి క్రీడాకారుల కోరిక మేరక నాలుగు టీమ్లకు టీషర్ట్స్ ను వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు,ఏఐపిసి నేషనల్ హెడ్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి అందించడం జరిగింది. మంగళవారం క్రీడాకారుల ఆహ్వానం మేరకు క్రికెట్ ప్రాంగణానికి విచ్చేసిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డికి ఘనంగా సన్మానించి క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులతో మానసిక భౌతిక నైపుణ్యం అభివృద్ధి జరుగుతుందని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావానికి తోడ్పడుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోమలపల్లి కృపాకర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లపురెడ్డి రణదీర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, పాతపల్లి చంద్రశేఖర్, పి అనిల్, చరణ్,ఆరీఫ్, ఇమ్రాన్, ఆజన్న, ఆనంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రిక విడుదల

**టి మీడియా ,ఫిబ్రవరి 25, ఆత్మకూరు :**



తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఎస్ విధానం రద్దు చేయాలని మరియు యుపిఎస్ పై యుద్ధభేరి ప్రకటిస్తూ హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మార్చి 2 వ తారీకు ఆదివారం చేపట్టబోయే ధర్నా కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మరియు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని 15 మండల కేంద్రాల నుంచి మరియు వనపర్తి జిల్లా కేంద్రం నుండి అధిక సంఖ్యలో సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరడమైనది.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మోహన్ బాబు జిహెచ్ఎం మద్దిలేటి%ఉ% శ్రీరామ్ రెడ్డి సూపరింటెండెంట్ పార్వతమ్మ, నితిన్ జూనియర్ అసిస్టెంట్ రమేష్. చెన్నయ్య జయమ్మ త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో నకిలీ చిప్‌లు

- విజిలెన్స్ తనిఖీల్లో వెలుగులోకి



**టీ మీడియా, ఫిబ్రవరి 25,అమరావతి :**
పెట్రోల్ బంకుకు వెళ్లగానే బైక్ లేదా కారు?లో సరిపడా డబ్బులిచ్చి రూపాయలు ఇచ్చి పెట్రోల్ కొట్టించుకుంటాం. అక్కడ పని చేసే సిబ్బంది మన ఎదురుగానే నెంబర్లు నొక్కి పెట్రోల్? లేదా డిజీల్? నింపుతుంటారు. అంతా బాగానే ఉంది కదా, ఇందులో ఏ మాయ లేదు అని అనుకుంటాం మనందరం. కానీ, అక్కడే ఉంది అసలు కిటుకంతా! అయితే, రాష్ట్రంలోని కొన్ని పెట్రోల్ బంకుల్లో నకిలీ ఎలక్ట్రానిక్ చిప్‌లు అమర్చి తక్కువ పరిమాణంలో పెట్రోల్, డీజీల్ కొడుతున్నట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీల్లో వెలుగుచూసింది.పెట్రోల్ పంపులో ప్రవాహానికి అంతరాయం కలిగించేలా ఒరిజినల్ సర్క్యూట్‌ను మళ్లించి ప్రతి 10 లీటర్లకు 1 లీటర్ చొప్పున డీలర్లు అనుచిత లబ్ధి పొందుతున్నట్లు అధికారులు గుర్తించారు. అంటే లీటర్? పెట్రోల్? లేదా డిజీల్?పై వినియోగదారులు 100 %ఎశ్రీ% వరకు నష్టపోతున్నారన్న మాట! ఇంత పెద్ద మొత్తంలో మోసాలకు కొందరు డీలర్లు పాల్పడుతున్నారు.అలాగే పలు చోట్ల ధరలకు సంబంధించిన బోర్డులు ప్రదర్శించడం లేదని, కల్తీ తనిఖీని గుర్తించే విధానానికి సంబంధించిన పోస్టర్లు ప్రదర్శించడం లేదని గుర్తించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం, ఏలూరు, గుంటూరు, విజయవాడ, ఒంగోలు, తిరుపతి, నెల్లూరు, కడప, శ్రీకాకుళం, విశాఖపట్నం, కర్నూలు, అనంతపురాల్లోని మొత్తం 73 పెట్రోల్ బంకుల్లో విజిలెన్స్ బృందాలు ఈ నెల 22న ఏకకాలంలో తనిఖీలు నిర్వహించాయి. అందులో వెలుగుచూసిన అక్రమాలు, ఉల్లంఘనలను డీజీ హరీష్‌కుమార్ గుప్తా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లాలోని ఆత్మకూరు మండలం సనప గ్రామంలోని ఎస్‌పీ అండ్ సన్స్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పల్సర్ బోర్డులు ట్యాంపరింగ్ చేశారు. డిస్పెన్సింగ్ యూనిట్లలో రెండు చిప్‌లు అదనంగా అమర్చారు. అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు.కర్నూలులోని ఓ పెట్రోల్ బంకుకు సంబంధించిన డిస్పెన్సరీ యూనిట్‌లో క్రమరహిత డెలివరీ ఉన్నట్లు గుర్తించాం. దీనిపై కేసు నమోదు చేసి అపరాధ రుసుము విధించాం.రాజమహేంద్రవరం, ఏలూరు, నెల్లూరుల్లోని కొన్ని బంకుల్లో కొలతల్లో తేడా ఉంది.వీరందరిపై కేసులు నమోదు చేశాం. అలాగే పెట్రోల్, డీజిల్‌ను స్వాధీనం చేసుకున్నాం. పెట్రోల్ బంక్ డీలర్లు ఎవరు కూడా ఇలాంటి అక్రమాలు, ఉల్లంఘనలకు పాల్పడొద్దని డీజీ హరీష్‌కుమార్ గుప్తా హెచ్చరించారు. ఎప్పుడైనా ఆకస్మిక దాడులు కొనసాగుతాయని తెలిపారు.

## నూతనం కమిటీని అభినందించిన ఎమ్మెల్సీ

**టీ మీడియా, ఫిబ్రవరి 25,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 126 డివిజన్ జగద్గిరిగుట్టలో గల మైసమ్మ నగర్ బి బ్లాక్ నూతన కమిటీ సభ్యులు మంగళవారం శంభీపూర్ కార్యాలయంలో జగద్గిరిగుట్ట మాజీ కార్పొరేటర్ కె .జగన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శంభీపూర్ రాజు అభినందించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బసవప్పా, గుప్తా ప్రధాన కార్యదర్శి బండారి రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్, బస్తీ పెద్దలు పాపిరెడ్డి, ఎల్ఐసి వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, రాములు, రాజయ్య, చంద్రయ్య, సంగమేష్, కురుమారెడ్డి, రమేష్ చారి, సంతోష్ ముదిరాజ్, వెంకట్రావు, భాస్కర్, ప్రేమ్ సాయి, సాయికిరణ్, నాగార్జున తదితరులున్నారు.

# లంచ్ చేసి నిద్రకు ప్రత్యేక కుర్చీలు

- స్పీకర్ కీలక నిర్ణయం



**టి మీడియా, ఫిబ్రవరి 25,బెంగుళూరు:**
కర్ణాటక అసెంబ్లీ స్పీకర్ యు.టి. ఖాదర్ ఆసక్తికర ప్రతిపాదన చేశారు. ప్రస్తుతం రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటున్న ఎమ్మెల్యేల సౌకర్యార్థం అవసరమైతే 15 రిక్లైనర్ కుర్చీలను అద్దెకు తీసుకుంటామని వెల్లడించారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ఓ కునుకు తీద్దామని భావించే ఎమ్మెల్యేలు రిక్లైనర్ కుర్చీలను వాడుకోవచ్చన్నారు. అసెంబ్లీ హాలులోనే ఈ కుర్చీలను అందుబాటులో ఉంచుతామని స్పీకర్ ఖాదర్ తెలిపారు. సభకు ఎమ్మెల్యేల హాజరును పెంచాలనే ఏకైక లక్ష్యంతో ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు సకాలంలో సభకు హాజరై, ప్రతిరోజూ సెషన్ ముగిసే వరకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఏడాదిలో అసెంబ్లీ సెషన్ జరిగేది కేవలం 30 రోజులే. అలాంటి దానికి కొత్త రిక్లైనర్ కుర్చీలను కొనాల్సిన అవసరం లేదు. వాటిని అద్దెకు తీసుకుని, సెషన్ ముగియగానే వెనక్కి ఇచ్చేస్తాం" అని కర్ణాటక అసెంబ్లీ స్పీకర్? ఖాదర్ తెలిపారు.

**అల్పాహారం, మధ్యాహ్న భోజనం**

ఇప్పటికే కర్ణాటక అసెంబ్లీ (విధాన సౌధ)లో ఎమ్మెల్యేలకు ఉదయం 9 గంటలకు అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని ఉచితంగా అందిస్తున్నారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం కోసం ఎమ్మెల్యేలు అసెంబ్లీ బయటకు వెళ్లి, తిరిగి ఆలస్యంగా అసెంబ్లీలోకి వస్తున్నారు. ఇలాంటి పరిస్థితి ఏర్పడకూడదనే ఉద్దేశంతోనే అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. 2023 జులైలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ సెషన్‌లో కూడా ప్రయోగాత్మకంగా రిక్లైనర్ కుర్చీలను వినియోగించారు. వాటిని ఎమ్మెల్యేలు వినియోగించుకుని, ఎంతో సౌకర్యంగా ఫీలయ్యామని స్పీకర్ ఖాదర్‌కు ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు.

# ఫుడ్ పెట్టి తమ్ముడిని హత్య

- అమ్మ, ప్రేయసితో సహా 5 మర్డర్లు



**టి మీడియా, ఫిబ్రవరి 25,తిరువనంతపురం :**
కని, పెంచిన తల్లినీ వదలలేదు ఆ మూర్ఖుడు. అల్లారుముద్దుగా సాకిన అమ్మమ్మను విడిచిపెట్టలేదు. ప్రేమించిన ప్రేయసిని, తోడబుట్టిన తమ్ముడిని పాశవికంగా హత్య చేశాడు. నాన్న తర్వాత నాన్నంతటి చిన్నాన్న, అతడి భార్యను దారుణంగా చంపేశాడు. ఏకంగా ఐదుగురిని హత్యచేశాడు. ఆ తర్వాతతీరికగా స్నానంచేసి, బట్టలుమార్చుకుని వెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. కేరళరాజధానితిరువనంతపురంలో ఈ భయానక ఘటన జరిగింది. 23 ఏళ్ల యువకుడు తన సోదరుడు, చిన్నాన్న, పిన్ని, ప్రేయసి సహా ఐదుగురిని హతమార్చాడు. నిందితుడి దాడిలో తీవ్ర గాయాలపాలైన అతడి తల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. హత్యల అనంతరం నిందితుడు పోలీస్ స్టేషన్?లో లొంగిపోయాడు. అయితే అప్పటికే ఎలుకల మందు తాగేయడం వల్ల అస్వస్థతకు గురయ్యాడు. అతడ్ని పోలీసులు వెంటనే తిరువనంతపురం మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం**

పెరుమలైలోని తన తల్లి షమీపై(40) నిందితుడు అఫాన్ తొలుత దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఆమెను కట్టేసి ఆమె చెవిపోగులకు తీసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. ఆ తర్వాత 22 కిలోమీటర్లు ప్రయాణించి పాంగోడ్?కు చేరుకున్నాడు. అక్కడ తన అమ్మమ్మను చంపేశాడు.

**పిన్ని, చిన్నాన్న హత్య**

ఆపై పాంగోడ్?కు 10కి.మీ దూరంలో ఉన్న తన బాబాయ్ ఇంటికెళ్లాడు నిందితుడు. అక్కడ బాబాయ్ లతీఫ్ (69), అతని భార్య షాహిదా (59)ను హత్యచేశాడు. అంతటితో ఆగకుండా పరీక్ష రాసి ఇంటికి వచ్చిన తన సోదరుడు అఫ్సాన్?కు మండి బిర్యాని తీసుకొచ్చి ఇచ్చాడు. తిన్న తర్వాత అఫ్సాన్?, ప్రేయసి ఫర్జానాను సుత్తితో కొట్టి చంపాడు. సోమవారం సాయంత్రం 6 గంటలకు స్నానం చేసి, బట్టలు మార్చుకుని ఆటోలో వెంజరమూడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. పోలీసుల ఎదుట తాను హత్యలు చేశానని ఒప్పుకున్నాడు. అయితే నిందితుడు పోలీస్ స్టేషన్?కు వచ్చే ముందు ఎలుకల మందు తాగేశాడు. వెంటనే అతడ్ని పోలీసులు ఆస్పత్రికి తరలించారు.

**మృతదేహాలు స్వాధీనం**

మొదట్లో అఫాన్ మాటలను పోలీసులు నమ్మలేదు. అప్పుడు పోలీసు బృందం పెరుమలైలోని అఫాన్ ఇంటికి చేరుకునే అక్కడి పరిస్థితి చూసేసరికి షాక్ అయ్యారు. వెంటనే గాయాలతో ఉన్న నిందితుడి తల్లిని ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత నిందితుడు హత్య చేసిన మూడు చోట్లకు వెళ్లి 5 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు చికిత్సకు సహకరించడం లేదు. అయితే అతడికి ప్రాణాపాయం లేదు. హత్యలకు కారణం ఆర్థిక కష్టాలేనని నిందితుడు తెలిపాడు. అతడికి చికిత్స పూర్తైన తర్వాత వివరణాత్మక వాంగ్మూలం తీసుకుంటాం. అఫాన్ తండ్రి రహీమ్ వాంగ్మూలం కూడా తీసుకున్న తర్వాత హత్యలకు గల స్పష్టమైన కారణాలు తెలుస్తాయి. నిందితుడు మాదకద్రవ్యాలకు బానిసయ్యాడనడానికి ఆధారాలు ఉన్నాయి. హత్యలు చేయడానికి అతను తన బైక్‌పై ఒక ఇంటి నుంచి మరొక ఇంటికి ప్రయాణించాడని పోలీసులు తెలిపారు.

**మంచివాడు, సౌమ్యుడు**

మరోవైపు, నిందితుడు తమతో బాగా మాట్లాడేవాడని, సౌమ్యుడని స్థానికులు, బంధువులు తెలిపారు. అఫాన్ ఇన్ని హత్యలు చేశాడంటే నమ్మలేకపోతున్నామని చెప్పారు. తన సోదరుడు అంటే అఫాన్?కు చాలా ఇష్టమని, అతడ్ని చాలా జాగ్రత్తగా చూసుకునేవాడని చెబుతున్నారు.



## అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ

**టీ మీడియా, ఫిబ్రవరి 25, వనపర్తి బ్యూరో :**
బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో మంగళవారం పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో మాటున అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంలో 2 లక్షల రుణమాఫీ కాలేదు. ప్రజలను మోసం చేస్తున్నారని, రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని, వనపర్తిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి%ఁ% ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మధ్య విభేదాలు బగ్గుమన్నాయని ఎమ్మెల్యే మెగా రెడ్డి బోగస్ శంకుస్థాపనలు చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారని కాంగ్రెస్ వర్గ పోరులో వనపర్తి అభివృద్ధిలో కుంటుపడిందని తీవ్రంగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పట్టించుకోని కారణంగానే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టారని కాంగ్రెస్ కూడా సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ప్రభుత్వం నిర్లక్ష్యమే నేటి ప్రమాదానికి కారణమని ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ ఆహుతైపోతుందని పేర్కొన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ , పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

- మరో పదిరోజుల్లో వివాహం



**టి మీడియా, ఫిబ్రవరి 25, యాదాద్రి భువనగిరి :**
పెళ్లి సందడితో కళకళలాడాల్సిన ఇంట్లో చావు మేళం మోగనుంది. కుమార్తె వివాహం అంగరంగవైభవంగా నిర్వహించి అత్తారింటికి పంపాలని కలలు గన్న ఆ తల్లిదండ్రులు ఇప్పుడు శ్మశానానికి పంపేందుకు ఏర్పాట్లు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పది రోజుల్లో పెళ్లి చేసుకోవాల్సిన మహిళా కానిస్టేబుల్? ఆత్మహత్య చేసుకున్న ఘటన యాదాద్రి భువనగిరిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లాకు చెందిన అనూష యాదాద్రి భువనగిరి పట్టణ శివారులోని పోలీస్? హెడ్? క్వార్టర్స్?లోని కానిస్టేబుల్?గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల అనూషకి వివాహం కుదిరింది. మార్చి 6న వివాహం జరగాల్సి ఉంది. అందుకు సంబంధించి ఇరు కుటుంబాల్లో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఇంతలోనే ఏమైందో తెలియదు కానీ అనూష ఇవాళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పెళ్లి పీటలపై కూర్చోవాల్సిన తమ కుమార్తె విగత జీవిగా మారడం చూసి ఆ తల్లి కంటతడి పెట్టుకున్న తీరు అందరిని కలచివేసింది. మృతికి ఇంక కారణాలు తెలియలేదు. సమాచారం అందుకొని ఘటనా స్థలానికి వచ్చిన సహచరులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## రిజిస్ట్రేషన్ స్థలం ఆక్రమణ

**టీ మీడియా, ఫిబ్రవరి 25, వనపర్తి బ్యూరో :**
మంత్రిగా ఉన్నప్పుడు సర్వే చేయించిన 980 నెంబర్ సర్వే భూమి, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అక్కడే భూమి పూజ చేసిన రిజిస్ట్రేషన్ ఆఫీస్ స్థలం ఆక్రమణకు గురైంది. ఉంటే జర చూయించండి చిన్నారెడ్డినిడిమాండ్ చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్. మీరు ప్రతిష్టాత్మకంగా ఇక్కడే 980 సర్వే నెంబర్ లో రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఉండాలని భూమి పూజ చేసిన 32 గుంటల స్థలం ఇప్పుడు కనిపించడం లేదంట. నీతి నిజాయితీపరులైన మీరు ఆ స్థలాన్ని సర్వే చేయించి ప్రజలకు అవసరమైన చిల్డ్రన్ పార్కు చేయవలసిందిగా కోరారు. నేను చెప్పింది అబద్ధమైతే నేను రాజకీయాలనుండి తప్పుకుంటాను. లేకుంటే మీరు కూడాసరే నేను రాజకీయాలు మాట్లాడడం లేదు ప్రజల భూమి కొరకే మాట్లాడుతున్నాను. అది కూడా మీరు భూమి పూజ చేసిన రిజిస్ట్రేషన్ స్థలం కొరకే మాట్లాడుతున్నాను దానికి సమాధానం చెప్పగలరు అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్. వెంకటేశ్వర్లు, గౌని కాడి యాదయ్య, పాష, శరత్చంద్ర, బొడ్డుపల్లి సతీష్, పుట్టపాక బాలు ఆరవ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## శివస్వాముల ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 25, వనపర్తి బ్యూరో :**
శివరాత్రి సందర్భంగా శివస్వాములు శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనం కోసం ఇరుముడులతో బయలుదేరుతున్న సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి వారిక వీడ్కోలు పలికారు. గురుస్వామి ధర్మయ్యయాదవ్, అంజిగురుస్వామి, తోట.శ్రీను, బెంగాలీ. రఘు స్వాములు, సాదరంగా ఆహ్వానించి గౌరవ నిరంజన్ రెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దీక్ష చేసిన స్వాములు సురక్షితంగాస్వామి దర్శనంచేసుకోవాలని కోరారు. నిరంజన్రెడ్డివెంటగట్టుయాదవ్, నందిమల్ల.అశోక్, బండారు.కృష్ణ,దేవర్ల. నరసింహ,ప్రభాకర్, ఇమ్రాన్,చిట్యాల.రాము,ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు. చింతల హనుమాన్ దర్శన అనంతరం రోడ్డుపై ఉన్న టీ స్టాల్ నందు గౌరవ నిరంజన్ రెడ్డి ' నాయకులు కార్యకర్తలతో కలసి టీ సేవించి అక్కడ ఉన్న ప్రజలను ఆప్యాయంగా పలకరించి సరదాగా గడిపారు. టీ యజమానిని వ్యాపార వివరాలు అడిగి తెలుసుకొని స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొనందుకు అభినందించారు. 3వ వార్డు(పోచమ్మ గుడి)బాలరాజు మేస్త్రీ ఇటీవల ప్రమాదానికి గురై కాలు తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. జిల్లా బి.ఆర్.ఎస్ మీడి,యా కన్వీనర్ నందిమల్ల.శారద అశోక్ కి మాజీమంత్రి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతులకు 20 లక్షల ఎక్స్గ్రేషియా

- బాధ్యులపై చర్య తీసుకోవాలి!
- సిఐటియు డిమాండ్



**టీ మీడియా, ఫిబ్రవరి 25,అన్నమయ్య:**
జిల్లా రైల్వే కోడూరులో, శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా, సోమవారం రాత్రి ఉర్లగడ్డ పోడు, దళితులు గిరిజనులు, పేదలు 20 మంది పైగా కాలిబాటన, వై కోట గుండాల కోన మీదుగా, తలకోనకు, బయలుదేరినారని, శేషాచల అడవుల్లో ఏనుగుల గుంపు, దాడి చేయడంతో, ముగ్గురు అక్కడకక్కడే మృతి చెందడం, మరో పదిమంది తీవ్రర గాయాలపడినారని, మృతల కుటుంబాలకు 20 లక్షల ఎక్స్గ్రేషియా, తీవ్ర గాయపడిన వారికి, 10 లక్షలు, ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని, క్షతగ్రాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు కోడూరు మండల కార్యదర్శి, పి.జాన్ ప్రసాద్, ఓబులవారిపల్లి మండలం సిఐటియు కార్యదర్శి నాగిపోగు పెంచలయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్ .లతీఫ్, లు డిమాండ్ చేశారు. కోడూరు ప్రభుత్వ హాస్పిటల్లో, గాయపడిన బాధితులను పరామర్శించి, వారు విలేకరులతో మాట్లాడుతూ, దట్టమైన శేషాచల అడవులకు, ఫారెస్ట్ అధికారులు, ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ఒకవేళ అనుమతించుంటే, ఫారెస్ట్, అధికారులు, వాచెన్ గార్డెన్లో, భద్రత వైఫల్యం వల్లే, ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. దీన్నిబట్టి ఫారెస్ట్ అధికారులు అక్రమ ఎర్ర చందనం ఎలా కాపాడుతున్నారు అర్థమవుతుందన్నారు. బాధ్యతారహితంగా పనిచేసిన ఫారెస్ట్ అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో, ఇటువంటి సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి

- ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం

**టి మీడియా, ఫిబ్రవరి 25,హైదరాబాద్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్‌ను తప్పనిసరిగా బోధించాలని డిసైడ్ చేసింది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా ఇతర బోర్డు పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశించింది. తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్‌గా అమలు చేసేందుకు విద్యాశాఖకు అనుమతి ఇచ్చింది. తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్‌గా పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. 9వ తరగతి వారికి 2025-26 విద్యా సంవత్సరం నుంచి, పదో తరగతికి 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# నేడు మహా శివరాత్రి

### ఉపవాసం, జాగరణ నియమాలు



**టి మీడియా, ఫిబ్రవరి 25, ఆధ్యాత్మికం:**
శివ భక్తులు ఎంతగానో ఎదురుచూస్తున్న మహా శివరాత్రి పర్వదినానికి గడియలు సమీపించాయి. ఇప్పటికే శివరాత్రి వేడుకకు పలు దేవాలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి. ఇక ఈ పండగ రోజున ఓం నమఃశివాయ, హరహర మహాదేవ శంభో శంకర మంత్రాలతో శివాలయాలు మార్మోమోగుతాయి. ఇక శివరాత్రి అంటే శివయ్యకు పూజలు, అభిషేకాలతో పాటు ఉపవాసం, జాగరణ తప్పనిసరి. అయితే మహా శివరాత్రి రోజు ఉపవాసం, జాగరణ ఉండేవారు కొన్ని నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రముఖ జ్యోతిష్యుడు మాచిరాజు కిరణ్‌కుమార్ చెబుతున్నారు. ఈ నియమాలు పాటించకపోతే పూజా ఫలితం దక్కదంటున్నారు. ఆ నియమాలు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. మహాశివరాత్రి పర్వదినం రోజున ఉపవాసం ఉండేవారు కొన్ని నియమాలు తప్పక పాటించాలని మాచిరాజు చెబుతున్నారు. ముఖ్యంగా ఉపవాసం ఉండేవారు ఆ రోజున తలంటు స్నానం చేయకూడదని, తలస్నానం చేయాలని సూచిస్తున్నారు. చాలా మందికి తలస్నానానికి, తలంటు స్నానానికి తేడా తెలియదు. తలస్నానం అంటే- కేవలం తల మీద నీళ్లు పోసుకోవడం. తలంటు స్నానం అంటే- తలకి నూనె రాసుకుని కుంకుడుకాయ లేదా షాంపూతో స్నానం చేయడం. కాబట్టి శివరాత్రికి ముందు రోజే తలంటు స్నానం చేసి పండగ రోజు తలస్నానం చేయాలని సూచిస్తున్నారు. ఇక మహాశివరాత్రి రోజున ఉపవాసం ఉండేవారు కేవలం సాత్విక ఆహారం మాత్రమే స్వీకరించాలని, పాలు, పండ్లను ఆహారంగా తీసుకోవాలని చెబుతున్నారు. శివరాత్రి రోజున చాలా మంది ఎటువంటి ఆహార పదార్థాలు తీసుకోకుండా కఠిన ఉపవాసం ఉంటారు. కానీ, శివరాత్రి రోజు ఎవరూ కూడా ఇలా ఉపవాసం ఉండకూడదని ధర్మశాస్త్ర గ్రంథాలు చెబుతున్నాయని అంటున్నారు. కాబట్టి కనీసం పాలు, పండ్లు అయినా తీసుకోవాలని సూచిస్తున్నారు. శివరాత్రి మరుసటి రోజున ఉపవాసం విరమించి కేవలం సాత్విక ఆహారం తినాలని చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు మహాశివరాత్రి రోజున ఉపవాసం చేయాల్సిన అవసరం లేదని, 'ఓం నమః శివాయ' అనే పంచాక్షరి మంత్రం జపిస్తే ఉపవాసం ఉన్న ఫలితం లభిస్తుందని అంటున్నారు.

అసౌచం ఉన్న వాళ్లు కూడా మహాశివరాత్రి రోజు ఉపవాసం ఉండకూడదని అంటున్నారు. అసౌచం అంటే జాతాసౌచం, మృతాసౌచం. అంటే బిడ్డ జన్మించినప్పుడు పురుడ ఉంటుంది, అలాగే ఇంట్లో ఎవరైనా చనిపోతే వారికీ మైలా ఉంటుంది. ఇలాంటి పరిస్థితులు ఉన్నవారు ఉపవాసం ఉండకూడదని అంటున్నారు. ఉపవాసం అంటే శివుడికి సమీపంలో ఉండడమని అర్థం. ఉపవాసం ఉండే వారు శివనామ స్మరణ చేస్తూ పాలు, పండ్లు స్వీకరించి ఉపవాసం ఉండాలని అంటున్నారు. ఉపవాసం చేసేటప్పుడు మాత్రం 'నమః శివాయ లేదా శ్రీం శివాయ నమః' అనే మంత్రాన్ని కచ్చితంగా స్మరించుకోవాలని సూచిస్తున్నారు.

**జాగరణ నియమాలు**

జాగరణ అంటే ఇంద్రియ నిగ్రహం కలిగి ఉండడం అనే అర్థమని మాచిరాజు చెపుతున్నారు. అయితే చాలా మంది శివరాత్రి రోజు జాగరణ పేరుతో సినిమాలకు వెళ్తుంటారు. కానీ ఇలా చేయడం వల్ల జాగరణ చేసిన ఫలితం ఉండదని మాచిరాజు తెలుపుతున్నారు. అయితే, శివ సంబంధమైన సినిమాలు చూడవచ్చు, కానీ వినోదాత్మకమైన కార్యక్రమాలకు వెళ్లకూడదని అంటున్నారు. శివాలయంలో లేదా ఇంట్లో శివుడి స్తోత్రాలు వింటూ జాగరణ చేయాలని చెబుతున్నారు. ఇలా కొన్ని నియమాలు పాటిస్తూ శివరాత్రి రోజున ఉపవాసం, జాగరణ ఉండడం వల్ల శివుడి సంపూర్ణ అనుగ్రహం పొందవచ్చని మాచిరాజు కిరణ్ కుమార్ చెబుతున్నారు.

# ఉచితంగానే సన్నబియ్యం పంపిణీ

### ఉగాది పండుగ నుంచి రేషన్ షాపుల్లో

### 5.37 లక్షల టన్నులు కొనుగోలు

**టి మీడియా, ఫిబ్రవరి 25,హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణలో పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ పేదలకు దగ్గర అయ్యేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగానే సన్న బియ్యం పండించేందుకు రైతులను ప్రోత్సహించిన ప్రభుత్వం, 500 రూపాయల బోనస్ సైతం ప్రకటించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సన్నబియ్యాన్ని ఎక్కువగా సాగు చేశారు. ఇప్పుడు ప్రభుత్వమే సన్న బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్రం ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నబియ్యాన్ని నిరుపేదలకు ఉచితంగా అందించేందుకు రెడీ అవుతోంది.

వచ్చే ఉగాది పండుగ నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని ఇస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే ప్రకటించారు. దీంతో పేదలు రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని పొందే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఇస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని చాలామంది తీసుకుంటున్నప్పటికీ వాటిని వండుకుని తినే పరిస్థితి లేదు. దొడ్డు బియ్యం తీసుకువెళ్లి, వాటిని తిరిగి షాపుల్లో ఇచ్చేసి సన్నబియ్యాన్ని కొనుగోలు చేసుకుంటున్నారు పేదలు. అయితే ఈ విషయాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని సరఫరా చేస్తామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ మేరకు సన్నబియ్యాన్ని నిరుపేదలకు రేషన్ షాప్ ల ద్వారా అందించేందుకు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలోనే సన్నబియ్యాన్ని సరఫరా చేయాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. మార్కెట్లో రోజురోజుకూ బియ్యం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఎన్నడూలేని విధంగా బియ్యం రేట్లు పెరగడం సామాన్యులను ఆందోళనకు గురిచేస్తుంది. పెరిగిన బియ్యం రేట్లతో పేద, మధ్య తరగతి కుటుంబాలు బుక్కెడు మెతుకులు తినే పరిస్థితి కనిపించడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఖరీఫ్ సీజన్‌లో



రైతుల నుంచి రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ 53.95 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన సన్న ధాన్యాన్ని మిల్లర్లకు కేటాయించగా.. ప్రస్తుతం అక్కడ కస్టమ్ మిల్లింగ్ రైస్ జరుగుతోంది. గతంలో కంటే ఈసారి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సన్న వడ్లు అధిక పరిమాణంలో వచ్చింది. సన్న, దొడ్డు వడ్లను వేర్వేరుగా నిల్వ చేసిన పౌరసరఫరాల అధికారులు వాటిని విడివిడిగా మిల్లింగ్ చేయిస్తున్నారు. సన్న, దొడ్డు రకం వడ్లను వేర్వేరుగా మిల్లింగ్ చేయడం ఇదే మొదటిసారి అని సివిల్ సప్లై అధికారులు చెబుతున్నారు. మిల్లింగ్‌లో సన్న ధాన్యానికే అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఈ సన్న బియ్యాన్ని రేషన్‌కార్డుదారులకు పంపిణీ చేసేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేస్తోంది. ఇక ఇప్పటికే ధాన్యం సీఎంఆర్ ప్రక్రియ ఫిబ్రవరి 20 వరకు 22 శాతం పూర్తయ్యింది. మొత్తం 7.90 లక్షల టన్నుల బియ్యం రాగా.. ఇందులో 5.37 లక్షల టన్నుల బియ్యం సన్న రకంగా అధికారులు గుర్తించారు. ఈ సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని భావిస్తున్నారు. ఈ ఏడాది ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అదే జరిగితే పేదలు డబ్బులు పెట్టి బయట సన్నబియ్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉండదంటున్నారు అధికారులు. ఇదిలావుంటే, తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీకి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో మొదట కార్డులను పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కోడ్ ముగిశాక మిగతా జిల్లాల్లో పంపణీ చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డుల డిజైన్లను కూడా ఖరారు చేసినట్టు తెలుస్తోంది.